
## బదిరులు,అంధులు ఓటును వినియోగించుకునేందుకు ఏర్పాట్లు
### జిల్లా సంక్షేమ అధికారి జ్యోతి పద్మ

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :** బదిరులు,అంధులు ఓటు హక్కును వినియోగించుకునేందుకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించినట్లు జిల్లా సంక్షేమ అధికారి జ్యోతి పద్మ అన్నారు.ఓటు వినియోగంపై తన చాంబర్‌లో స్వీప్ నోడల్ అధికారి ఎంఎ సత్తార్‌తో కలిసి బదిరులు,అంధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...లోక్ సభ ఎన్నికల పోలింగ్ మే నెల 13వ తేదిన ఉన్నందున దివ్యాంగులందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.స్వీప్ కార్యాచరణలో భాగంగా జిల్లా కలెక్టర్,ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాల్లో వీల్ చైర్‌లు,ర్యాంప్‌ల సౌకర్యాలను కల్పించినట్లు తెలిపారు.అంధులు,బ్రెయిలీ లిపి బ్యాలెట్ పేపర్‌తో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.దివ్యాంగ ఓటర్లకు ప్రభుత్వం ఉచిత రవాణ సౌకర్యంతో పాటు పోలింగ్ బూత్ వద్ద వీరికి సహాయకులుగా వాలంటీర్లను నియమించడం జరిగిందన్నారు.ఈ సమావేశంలో విహెచ్‌పిఎస్ అధ్యక్షుడు శ్యామ్ ప్రసాద్,జిల్లా ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ మెరుపురి వెంకటేష్,జిల్లాలోని అంధులు,బదిరులు,పాల్గొన్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## శ్రీమహదేవుని ఆలయంలో ప్రత్యేక పూజలు



**కొడంగల్,మే 6ప్రభాతవార్త** పట్టణంలోని శ్రీమహదేవుని ఆలయంలో సోమవారం మాస శివ రాత్రిని పురస్కరించుకొని ఆలయ భజన మండలి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వ హించారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు లింగాష్టక పారాయణం చేశారు. అనంతరం శివ లింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంచామృతాభిషేకం,విశేష అలం కరణ, శివాష్టకం, లింగాష్టకం, శివాష్టోత్తర శత నామావళి,దూపం,దీపం,నైవేద్యాలను సమర్పించారు. ఖడ్గాలు వేస్తు దేవ దేవుణ్ణి స్మరిస్తూ మహా మంగళహరతులు అందిస్తు స్వామివారిని దర్శించుకున్నారు. పాల్గొన్న భక్తులకు అలయ అర్చకులు తీర్ధప్రసాదాలను అందజేశారు.



పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న డిఎస్‌పి శ్రీనివాస్‌రెడ్డి, సిఐ రామకృష్ణ

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన డిఎస్పీ

**ధారూర్, మే 6 ప్రభాతవార్త :** మండలంలోని కెరెల్లి ధారూర్ పోలింగ్ కేంద్రాలను డిఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి సిఐ రామకృష్ణ ఎస్సై వేణుగోపాల్ గౌడ్‌తో కలిసి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించి పూర్తిస్థాయిలో సిబ్బందిని నియమించాలని సిఐ, ఎస్ఐ సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. తాగునీరు ర్యాంపులు వెలుతురు వాటిని పరిశీలించారు.

### అక్రమంగా కలప తరలిస్తే కఠిన చర్యలు

**చౌడాపూర్ మే6,ప్రభాతవార్త :** అనుమతులు లేకుండా అక్రమంగా కలప తరలిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఎస్ఐ అన్వేష్ రెడ్డి తెలిపారు.ఆదివారం రాత్రి మండల కేంద్రంలో అక్రమంగా కలప తరలిస్తున్న లారీ (టిఎస్ 34 టిఎ 5562 )పై కేసు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేసి స్టేషన్‌కు తరలించామని ఎస్సై అన్వేష్ రెడ్డి తెలిపారు.

### గాయపడిన పరుశురాములుకు ఆర్థిక సాయం



ఆర్థికసాయం అందజేస్తున్న నాయకుల దృశ్యం

**తలకొండపల్లి, మే 6 ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన బైరపాక పరుశురాములుకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి వాహనం ఢీకొనడంతో తీవ్రగాయాలకు గురయ్యారు. వెల్దండ మండల కేంద్రంలోని వెన్నమ్స్ హస్పిటల్‌లో చికిత్స పొందుతున్న బైరపాగ పరుశురాములును కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ తలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల వెంకటేష్‌లు పరామర్శించారు. తలకొండపల్లి సర్పంచ్ పెరుమాళ్ల లలిత జోతయ్య ద్వారా ఉప్పల ట్రస్ట్ నుంచి 50 వేల రూపాయలు తక్షణ ఖర్చులకోసం అతని భార్య పద్మమ్మ కుటుంబ సభ్యులు జంగయ్యకు ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ కటికల శేఖర్ టిఆర్ఎస్ ఆమనగల్ మండల నాయకులు వసుప్పుల సాయిలు ఇటిమోని వెంకటేష్ తదితరులు ఉన్నారు.

### ఘనంగా జరిగిన శ్రీకట్టమైసమ్మ జాతర



**శామీర్‌పేట, మే 6, ప్రభాతవార్త** శామీర్‌పేట పెద్ద చెరువు కట్టమైసమ్మ తల్లి జాతర సోమవారం ఘనంగ జరిగింది. శామీర్‌పేట గ్రామ చెరువుకట్ట కమిటీ, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో శామీర్‌పేట కట్టమైసమ్మ జాతర ఘనంగ జరిగింది. భక్తులు భారీ సంఖ్యలో విచ్చేసి కట్టమైసమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. జాతర సందర్భంగ రంగం, పోతరాజు, సర్వగంప ఊరేగింపు కార్యక్రమాలు జరిగాయి. శామీర్‌పేట గ్రామానికి చెందిన ప్రజలు,భక్తులు భారీ సంఖ్యలో జాతరలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామస్థులు,భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

### పసికందు విసిరేతలో ఇద్దరికి జైలు

**బంట్వారం, మే06 (ప్రభాత వార్త):** మండల పరిధిలోని తొరుమామిడి గ్రామంలో 2017లో ఒక పసికందును విసిరేసిన సంఘటనలో ఇద్దరికీ జైలు శిక్ష విధించినట్లు ఏజెఎఫ్‌సీఎం వికారాబాద్ జడ్జి శృతి దూత సోమవారం తెలియజేశారు. అప్పట్లో మండలంలోని తొరుమామిడి గ్రామంలోని పాడు బడిన స్థలంలో పొదల మధ్యలో ఓ మహిళా శిశువు స్థానికులకు కనిపించగా పోలీసులకు ఫిర్యాదు చేశారు. అప్పట్లో ఎస్సై శేఖర్ గౌడ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. నాటి నుండి ఈ కేసు విచారణ కొనసాగి సోమవారం నిందితులు సంగీత, అంజప్పలకు రెండు సంవత్సరాల జైలు తోపాటు వేయి రూపాయల జరిమానాల ు విధించి శిక్ష ఖరారు చేసినట్లు స్థానిక ఎస్ఐ రాసుల శ్రీశైలం తెలియజేశారు.

### ఆలయం పునర్నిర్మాణంకు విరాళం

**షాబాద్, మే 6, ప్రభాతవార్త :** షాబాద్ మండలం సాయిరెడ్డిగూడ గ్రామంలోని శ్రీమల్లన్న ఆలయ పునర్నిర్మాణానికి నందిగామ మండల ఎంపీపీ ప్రియాంకశివశంకర్‌గౌడ్ రూ. 2లక్షల విరాళం అందజేశారు. దోనూర్ గోపాల్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.



ఆలయ నిర్మాణానికి విరాళం అందజేస్తున్న దాత

# పార్లమెంట్ ఎన్నికల్లో అంతా సర్వేల మయం

**టెలీ కాలర్స్‌తో జోరుగా ప్రచారం**
**సోషల్ మీడియాను నమ్ముకున్న పార్టీలు**
**నిత్యం సమీక్షలతో అభ్యర్థులు బిజీబిజీ**

**రంగారెడ్డి ప్రతినిధి,మే 6,ప్రభాతవార్త:** ఇది స్మార్ట్ ఫోన్లయుగం. ప్రతి గ్రామలో సెల్ ఫోన్,ఇంటర్నేట్ సేవలు అందు బాటులోకి వచ్చాయి. ఎంపీ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పార్టీలు సోషల్ మీడియాను వాడుకోని ప్రజలకు దగ్గర అవు తున్నాయి. సామాజిక మాధ్యమాల ద్వారనే ఓట్లు అడుగు తున్నారు.అదే సమయంలో ఓటర్ల నాడిని పట్టుకునేందుకు సోషల్ మీగియా వేదికగా,వ్యక్తిగతంగా ప్రజల అభిప్రాయాలను తీసుకొన్ని సంస్థలు సర్వేలు చేస్తున్నాయి. ప్రచారంలో భాగంగా సోషల్ మీడియాను వాడుకోవడంలో జాతీయ పార్టీలు ముందు ఉన్నాయని చెప్పాలి. అందుకు సోషల్ మీడియా ప్లాట్ ఫాంలు వేదికగా పని చేస్తున్నాయి. సోషల్ మీడియాలో ఖాతాలు ఉండిఫాలోవర్స్ ఎక్కుగా ఉన్నవారి చేత ప్రచారం చేసుకునే పరిస్థితి జోరుగా సాగుతంది. పార్లమెంట్ నియోజక వర్గం పెద్దది కావడం,ఓటర్లు లక్షలలో ఉండడంతో అభ్యర్థులు సోషల్ మీడియాను నమ్ముకోని ప్రచారం చేస్తున్నారు. తాము ప్రతి ఓటర్ దగ్గరికి వెళ్లకున్న పోటి చేస్తున్న స్థానం నుండి తమ పార్టీ గుర్తుకు ఓటు వేయాలని జోరుగా ప్రచారం చేసుకుంటున్నాయి. ప్రధాన పార్టీలు, అందుకు సోషల్ మీడియానే వేదిక చేసుకుం టున్నాయి.

**టెలి కాలర్స్‌తో జోరుగా ప్రచారం**



జిల్లాలోని పార్లమెంట్ నియోజక వర్గంలో అభ్యర్థుల ప్రచా రంలో భాగంగా సోషల్ మీడియాను వాడుకోవడంలో జాతీయ పార్టీలు ముందు ఉన్నాయని చెప్పాలి.అందులోను బిజెపి ముందుగానే అభ్యర్థును ప్రకటించి టెలికాలర్స్ నిత్యం ఫోన్ల ద్వారా ఓటర్లను పలకరించే ప్రయత్నం ముమ్మారంగా సాగుతోంది. తరువాత స్థానంతో కాంగ్రెస్ ఉండగా ఇప్పు డిప్పుడే బీఆర్ఎస్ ప్రారంభించింది. అభ్యర్థుల ప్రచారంలో అన్న మాటల క్లిప్పులను సోషల్ మీడియాలో పోస్టులు చేయ్యడంలో,గ్రూపులలో పోస్టింగ్ పెడితే లైక్‌లు,కామెం ట్‌లు జోరుగా సాగుతున్నాయి.ప్రధాన పార్టీ గ్రూపులో, అభ్యర్థుల పేరు మీదా ఉన్న ఖాతలో, కుల, మత, వ్యక్తి గత గ్రూప్‌లలో జోరుగా ప్రచారం సాగుతుంది.ఎన్నికల సంఘం ప్రచారానికి హద్దులు నిర్ణయించిన షోషల్ మీడియాలో మాత్రం ప్రచారం హద్దులు దాటుతోంది.

**ఫీడ్‌బ్యాక్ ఆధారంగా సర్వే....**

స్థానిక సంస్థలు,ఎమ్మెల్యే ఎన్నికలల్లో అభ్యర్థులు ఓటర్లు లను కచ్చితంగా కలుస్తుంటారు.పార్లమెంట్ ఎన్నికలలో నియోజక వర్గంలో ఓటర్లు లక్షలో ఉండడంతో అభ్యర్థులు నేరుగా ఓటర్లును కలిసే అవకాశం లేకపోవడంతో సోషల్ మీడియా నమ్ముకుని పెద్దఎత్తున ప్రచారం చేసుకుం టున్నారు. అభ్యర్థిత్వం ఖరారైన నాటి నుండి ఎన్నికలు జ రిగే వరకు నిత్యం పలానా పార్టీ అభ్యర్థులను గెలిపించాలని టెలికాలర్ల ఫోన్లు ఓటర్లకు ఫోన్ ద్వార ఏ పార్టీకి ఓటు వేస్తారని ముందుగా సర్వేలతో తమ యెక్క ఓటు వేస్తారని ముందుగా సర్వే సంస్థలను ఆశ్రయించారు.సర్వే సంస్థలు ఇచ్చిన ఫీడ్ బ్యాక్ ఆధారంగా ప్రతిరోజు ఏ నియోజకవర్గంలో ఏ ప్రాతంలో తమకు ఓటు బ్యాంక్ అనుకూలం గా ఉందో వ్యతిరేకంగా ఉండే గుర్తించి అక్కడ ప్రజల మార్చలాన్ని దించి మైలేజీని పెంచుకునే ప్రయత్నాలు జరుగు తున్నాయి.ఎన్నికల కాలం కావడంతో ప్రతి ప్రాతంలో సర్వే టీమ్‌లు ఓటర్లను కొన్ని సెక్షన్‌గా విభజించి వారిని ఎవరికి ఓటు వేస్తారని ఆరా తీయడం సంబంధిత సమాచారాన్ని అభ్యర్థులకు చేరవేయడం వారిలో ఎన్న లోపాలను సరిది ద్దడంతో పాటు ఓటర్ల మనోగతాలను అభ్యర్థులకు తెలియ జేస్తున్నారు.ఈ నేపథంలో ప్రతి అభ్యర్థి రోజువారిగా సర్వేల ఆధారంగా సమీక్షలు నిర్వహిస్తుకుని ప్రచారాన్ని ముందుకు సాగుతున్నారు.

## నందిగామలో గుప్పుమంటున్న గ్రూపు రాజకీయాలు

**పెద్దదిక్కులేక పట్టు తప్పుతున్న కాంగ్రెస్**
**కొంత మంది నేతలు పార్టీకి దూరం**
**అయోమయంలో పార్టీ క్యాడర్**

**నందిగామ, మే 6 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉన్న నందిగామలో ఇద్దరు నేతల మధ్య గ్రూపు రాజకీయాలు గుప్పుమంటున్నాయి. ప్రస్తుతం ఎంపిటిసిలుగా కొనసాగుతున్న ఈ ఇద్దరి నేతల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే తారాస్థాయికి చేరిందనే నిజం గుసగుసలాడుతున్నారు. ఇరువురి నేతల్లో సమన్వయం లోపించి పార్టీలో సీనియర్లను విస్మరించడం గత అసెంబ్లీ ఎన్నికల్లో చూపిన దూకుడు కనిపించడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వచ్చే సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని మీరందరి మద్దతు నాకే ఇవ్వాలని ఒకరు, నేనే బరిలో ఉంటా.. మీరందరి మద్దతు నాకే ఇవ్వాలని ఇంకొకరు ..వీరిద్దరి పోకడ అనుసరిస్తున్న వ్యవహార శైలిపై మండల కే ంద్రంలో రాజకీయంగా పెను దూమారం రేపుతుంది. పార్టీ కార్యక్రమాలు ఏం జరిగినా వీరిద్దరే. నిన్న మొన్న వచ్చిన నాయకులకు ప్రిఫరెన్స్ ఇచ్చి కష్టపడి పనిచేసిన నాయకులకు సమాచారం ఇవ్వకపోవడంతో సీనియర్లు దూరంగా ఉంటున్నట్లు విశ్వసనీయ సమాచారం ద్వారా తెలిసింది. అసలు పార్టీలో ఏం జరుగుతుంది? రెండు పట్టాల మీద నడిచే ట్రైన్‌లా ఉంటాల్సిన పార్టీ నాయకులు ఎవరి క్యాడర్ వారు పెంచుకునే పనిలో పడడం విమర్శలకు తావిస్తుంది. పార్టీలో పెద్ద దిక్కు లేక ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా ఉన్నందున ఇకనైనా పార్టీ పెద్దాయన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నందిగామలో రోజురోజుకు బలహీనపడుతున్న కాంగ్రెస్ పార్టీని చక్కద్దికపోతే అదో గతేనని మేధావివర్గం కాంగ్రెస్ అభిమానులు బాహాటంగా చెబుతున్నారు. ఆలులేదు సూలు లేదు కొడుకుపేరు సోమలింగం అన్నట్లు సర్పంచ్ ఎన్నికకలు రాకముందే ఒకే పార్టీలో గ్రూపు రాజకీయాలు భగ్గుమనడంతో సర్వత్ర చర్చనీ అంశమైంది.

## రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలు చేయాలి : కలెక్టర్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :** రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వరి ధాన్యం కొనుగోలు జరగాలని సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి అధికారులకు ఆదేశించారు.సోమవారం పౌరసరఫరాల శాఖ అధికారులు,తహసీల్దార్లతో ఏర్పాటు చేసిన టెలికాన్ఫరెన్సులో మాట్లాడుతూ...రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసేందుకు ముందస్తుగానే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని తెలిపారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఓపిఓంఎస్‌లో ఎంటర్ చేసి సంబంధిత మిల్లులకు తరలించాలన్నారు.ట్రాన్స్‌ఫర్ట్ కాంట్రాక్టర్లు తగినన్ని వెహికిల్స్‌ను ఏర్పాటు చేయాలన్నారు.రైస్ మిల్లులకు వెళ్లిన వరి ధాన్యాన్ని సంబంధిత రైస్ మిల్లర్లు ఆన్లోడ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ట్రాక్ సీట్ జనరేట్ చేసి రైతుల అకౌంట్‌లలో మద్దతు ధర వచ్చేలా చూడాలన్నారు.ముందస్తుగా చెడు వానలు వచ్చే అవకాశమున్నందున సెంటర్‌లలో తగినన్ని టార్పాలిన్లు ఏర్పాటు చేయాలని, ధాన్యం తడవకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి రోజు ప్రోక్యూర్మెంట్ ఏజెన్సీలు తమ ఇంచార్జీలతో సమన్వయ పరుచుకుంటు రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.టేలికాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ లింగ్యానాయక్,డిఆర్‌డిఎ శ్రీనివాస్,డిఎస్ఓ రాజేశ్వర్,డిఎం సివిల్ సప్లై సుగుణబాయి,డిసిఓ ఈశ్వరయ్య,పాండు రంగం,తహసీల్దారులు,ఉన్నారు.

# ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తప్పకుండా అమలు చేయాలి

### జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి



కొడంగల్‌లో ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

**కొడంగల్, మే 6ప్రభాతవార్త** ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తు.చ తప్పకుండా అమలు జరిగేలా చూడాలని ఎన్నికల అధికారులను జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు.పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కొడంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి పరిశీలించారు. సోమవారం పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్ల పరిశీలనలో భాగంగా కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గానికి సంభందించి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కమిషనింగ్ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. మహబుబ్‌నగర్ పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోని కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గంకు సంభందించి ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ సెంటర్‌లో చేపట్టిన కమిషనింగ్ ప్రక్రియను నిశితంగా పరిశీలించారు. క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి అధికారులకు సూచనలు చేశారు.బ్యాలెట్ యూనిట్లు, వివిప్యాట్లలో బ్యాలెట్ పేపరు,అభ్యర్థులకు కేటాయించబడిన ఎన్నికల గుర్తులను అమరుస్తున్న తీరును కలెక్టర్ పరిశీలించారు.ఈనెల 13న జరుగనున్న పోలింగ్ కోసం ఈవీఎంలను అన్ని విధాలుగా సిద్ధం చేయాలని,ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా కమిషనింగ్ ప్రక్రియను జాగ్రత్తగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. పోలింగ్ కేంద్రాల వారిగా కమిషనింగ్ పూర్తి చేయాలని సహయ రిటర్నింగ్ అధికారులకు సూచించారు.ఎన్నికల సంఘం మార్గదర్శకాలు తు.చ తప్పకుండా అమలైయ్యేలా చూడాలన్నారు. అనంతరం అదే కళాశాలలో ఏర్పాటు చేసిన పేసిలిటేషన్ కేంద్రంలో జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ కార్యక్రమాన్ని పరిశీలించారు.తదనంతరం ఓపిఓలకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని పోలింగ్ కేంద్రంలో నిర్వహించాల్సిన విధులపై పలు సూచనలు చేశారు.పోలింగ్ రోజు ఉదయం 5:30కు మాక్ పోల్ నిర్వహణ,పోలింగ్ మొదలు పెట్టడం,17సి,పిఓ డైరీ రాయడం,ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో అసిస్టేంట్ రిటర్నింగ్ అధికారి లింగ్యానాయక్, తహశీల్దార్ విజయ్‌కుమార్,ఎంఆర్‌ఓలు శ్రీనివాస్, దానయ్య, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి పద్మావ తిలతో పాటు సంభందిత అధికారులు తదితరులు ఉన్నారు.

## వలసల పర్వం..

### మండలంలో ఖాళీ అవుతున్న బిఆర్ఎస్

**బంట్వారం, మే6 (ప్రభాత వార్త):** మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లోని నాయ కులు కార్యకర్తలు, మాజీ సర్పంచులు కారు దిగి కాంగ్రెస్, బిజెపి చెంతన చేరు తున్నారు. గత పది యెండ్ల పాటు బీఆర్ఎస్‌లో ఓ స్థాయిలో ఉన్న నాయకులం తా నేడు ప్రధాన పార్టీలలో చేయడం చర్చనీయంగా మారింది మాజీ సర్పంచ్లు బలవంత్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, తమ అ నుచరులతో బిజెపి, కాంగ్రెస్ పార్టీలలో చేరారు. వీరంత టీఆర్ఎస్‌లో ఉన్నతంగా పదవులు పొంది వారె. ప్రస్తుతం టీఆర్ఎస్‌లో సరైన నాయకత్వం లేకపోవడంతోనే పార్టీలు మారుతున్నట్లు చర్చించుకుంటున్నారు. వివరాల్లోకి వెలితె సోమవారం వికారాబాద్ నియో జకవర్గం బిజెపి పార్టీ కోఆర్డినేటర్ వడ్లనందు ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యులు నారాయణరావు పచారియ, రాజస్థాన్ ఎమ్మెల్యే చరణ్ సింగ్ పురో హిత్, జిల్లా పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి, కొండా విశ్వేశ్వర్ రెడ్డి తనయుడు కొం డా విశ్వజిత్ రెడ్డి సమక్షంలో బిజెపి పార్టీలో చేరిన మద్వాపూర్ తాజా మాజీ సర్పంచ్ గోవింద్ రెడ్డి, బంట్వారం మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు ప్రశాంతి శరణరెడ్డి, మర్పల్లి ఏఎంసి డైరెక్టర్ బోపునారం నర్సింలులు బీజేపీ తీర్థం పుచ్చు కున్నారు. అదే విదంగా బంట్వరం మండలం కాంగ్రెస్ పార్టీ మం డల అధ్యక్షు లు పోచారం వెంకటేశం ఆధ్వర్యంలో శాసన సభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ సమక్షంలో యాచారం గ్రామం బీఆర్ఎస్ పార్టీ చెందిన సర్పంచ్ బలవంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీశైలం, మాజీ విద్యాకమిటీ చైర్మై న్ల నారాయణరెడ్డి, రాం రెడ్డి, వార్డు సభ్యులు ఆశి రెడ్డి, చంద్రారెడ్డి మానేయ్య నర్సింలు శ్రీనివాస్ రెడ్డి సుదర్శన్ చారి, సిద్ధా రెడ్డి, యేసయ్య, రవీందర్, రెడ్డి మల్ రెడ్డి, బలవంత రెడ్డి, జైపాల్ రెడ్డి, రామకృష్ణారెడ్డి,అశోక్, జైపాల్ రెడ్డిలు బిఆర్ ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీలకు చెందిన నాయకులు మండల పార్టీ మాజీ అధ్యక్షులు వెంకటేశం గౌడ్, మండల అధ్యక్షులు మహేష్ యాదవ్, సుదర్శన్ రెడ్డి, బీజేవైఎం కో కన్వీనర్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్,పోలీస్ అధికారులకు ఇబ్బందులు కల్గిస్తే చర్యలు

### జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :** పార్లమెంట్ ఎన్నికలలో ఎవరైనా పోలింగ్, పోలీస్ అధికారులకు ఇబ్బందులకు గురిచేస్తే ఫోటోలు,వీడియోలు తీసి వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ కోటిరెడ్డి పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జిల్లాలోని పోలిస్ అధికారులతో ఆన్‌లైన్ ద్వారా మీటింగ్‌లో ఎస్పీ కోటిరెడ్డి పాల్గొని మాట్లాడారు...ఎన్నికలు దగ్గర పడుతుండటంతో పోలిస్ అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని,తమ తమ పరిధిలలోని పోలింగ్ లోకేషన్స్ ,పోలింగ్ స్టేషన్ గురించి పూర్త సమాచారం తెలుసుకొని ఉండాలని సమస్యాత్మక పోలింగ్ స్టేషన్స్ పరిధిలలో సిసిటివిల ఏర్పాటు ప్రక్రియ పూర్తి చేయాలని,పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ రోజున ఎవరైనా పోలింగ్ విధులలో ఉన్న అధికారులకు ఇబ్బందులు కల్గజేసిన ,పోలింగ్ జగరకుండా అడ్డంకులు పెట్టిన వారిని సిసిటివిలు,కెమెరాల ద్వారా ఫోటోలు,వీడియోలు చిత్రకరించి వారిపైన కఠినమైన చర్యలు తీసుకోవాలని,పోలిస్ అధికారులు తమ తమ పోలిస్ స్టేషన్ పరిధిలలోని పోలింగ్ స్టేషన్‌లలో సిబ్బందిని ఏర్పాటు చేసి వారికీ పోలింగ్ రోజు చేయాల్సిన చేయకూడని పనుల గురించి పూరినత వివరించాలని,ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన సిబ్బందికి కూడా పోలింగ్ లోకేషన్స్‌లలో ఉన్న పరిస్థితులు అర్థమయ్యే విధంగా ఎస్‌హెచ్‌ఓ అధికారులు తెలియజేయాలని,పోలింగ్ సమయం దగ్గరగా ఉన్నందున జిల్లాలో అక్రమంగా మద్యం,డబ్బులు రవాణాపైన మరింతగా దృష్టి సారించాలని అందరూ పోలిస్ అధికారులు టీం వర్క్‌లాగా కలసిమెలసి పనిచేసి పార్లమెంట్ ఎన్నికలను విజయవంతం చేయాలని ఎస్పీ తెలిపారు.మీటింగ్‌లో జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి,డిటిసి అదనపు ఎస్పీ మురళీధర్,జిల్లాలోని డిఎస్పీ అధికారులు, ఇన్స్ పెక్టర్ అధికారులు,పోలిస్ స్టేషన్స్ ఎస్‌హెచ్‌ఓలు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆరుబయట కూర్చొని విధులు నిర్వహిస్తున్న ఇఎస్ఐ డిస్పెన్సరీ ఉద్యోగులు

**శామీర్‌పేట, మే 6, ప్రభాతవార్త** శామీర్‌పేటలో ఉన్న ఇఎస్ఐ డిస్పెన్సరీ ఆఫీస్ భవనంకు ప్రభుత్వం అద్దె చెల్లించకపోవటంతో దానికి యజమాని తాళం పెట్టటంతో గత పదిహేను రోజులుగా ఆరు బయటనే ఉద్యోగులు విధులు నిర్వహిస్తూ కార్మికులకు ఆరోగ్యపర సేవలు అందిస్తున్నారు. అయితే సోమవారం శామీర్‌పేటలో ఇఎస్ఐ డిస్పెన్సరీ ఉద్యోగులు విధులకు హాజరై ఆరు బయటనే విధులు నిర్వహిస్తు కార్మికులకు హెల్ప్‌లైన్‌గా పనిచేస్తున్నారు. గత రెండున్నర సంవత్సరాలుగ ప్రభుత్వం అద్దె చెల్లించకపోవటంతో యజమాని గతంలో కూడ ఇదే విధంగ రెండు సార్లు తాళం పెట్టటం జరిగిందని కార్మిక నాయకులు పేర్కొన్నారు. ఈ డిస్పెన్సరీలో సుమారు 18మంది వరకు ఉద్యోగులు రెగ్యులర్, ఔట్‌సోర్సింగ్ వారు విధులు నిర్వహిస్తున్నారు. ఈ డిస్పెన్సరీ కింద కార్మికులు సుమారు 21వేల మంది వరకు కార్మికుల ఇఎస్ఐ కార్డుల వారు ఉన్నారు. కార్మికులతో పాటు వారి కుటుంబ సభ్యులకు కూడ ఆరోగ్యసేవలు అందించటం జరుగుతుంది. అయితే ప్రభుత్వం అద్దె చెల్లించకపోవటంతోనే ఉద్యోగులు రోడ్డున పడటం ఆరుబయట విధులు నిర్వహించటం,




కార్మికులు ఆరోగ్యసేవల కోసం ఇబ్బందులు పడటం జరుగుతుంది. కార్మికులకు మాత్రం డిస్పెన్సరీకి తాళం పెట్టటంతో మందులు ఇవ్వని పరిస్థితి ఏర్పడింది. మందులకు నాచారం లేదా సనత్‌నగర్‌కు వెళ్లి తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడి కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా డిస్పెన్సరీ సమస్య పరిష్కరించి అద్దె చెల్లించి తాళం తీసే విధంగ చూడాలని కార్మికులకు సేవలు అందించటానికి తగు చర్యలు తీసుకోవాలని కార్మిక సంఘం నాయకులు కోరారు. శామీర్‌పేట మండల సిఐటియు నాయకులు ఎం.కిష్టప్ప, మండల సిపిఎం నాయకులు వై.ఎల్లయ్య, పలువురు నాయకులు పాల్గొని సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా టోల్‌ఫ్రీనెంబర్ ఏర్పాటు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 6, ప్రభాతవార్త**

మల్కాజ్‌గిరి లోకసభ ఎన్నికల నేపథ్యంలో మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ప్రత్యేకంగ టోల్‌ఫ్రీనెంబర్ ఏర్పాటు చేసినట్లు, జిల్లా ప్రజలు, ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ సూచించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగ ప్రజల సౌకర్యార్థం ప్రత్యేకంగ టోల్ ఫ్రీనెం బరు ఏర్పాటు చేశామన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో 24గంటల పాటు పనిచేస్తుందని అన్నారు.




ఎన్నికల సమయంలో ప్రజల సౌకర్యార్థం ఏమైనా ఫిర్యాదులు ఉన్నట్లు అయితే టోల్ ఫ్రీనెంబరు 1800 425 2050కు ఫోన్ చేయటానికి అవకాశం ఉంటుందన్నారు. దీంతో పాటు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు డబ్బుల తరలిం పులు, ఇతర ప్రలోభాలకు గురిచేసినట్లు ఎవరైనా గుర్తించినట్లైతే వెంటనే టోల్‌ఫ్రీనెంబర్‌కు సమాచారం అందజేయాలని కోరారు. దీనికి సంబం ధించిన వారి వివరాలు గోప్యంగ ఉంచుతామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. ఎన్నికల కోసం ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నెంబరును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ సూచించారు.

# మోడీ పచ్చి అబద్ధాల కోరు

**జస్టీస్ చంద్రకుమార్ ఆరోపణ**

సైఫాబాద్, మే 6 ప్రభాతవార్త: ప్రపంచంలో ఏ దేశాధి నేత అడనన్ని అబద్దాలను మన ప్రధాని మంత్రి నరేంద్రమోదీ ఆడారని, మన ప్రధాని పచ్చి అబద్దాల కోరుని విశ్రాంత హైకోర్టు జడ్జి జస్టీస్ బి.చంద్రకుమార్ ఆరోపించారు. రాజ్యాంగ వ్యవస్థలను తన గుప్పిట్లో పెట్టుకుని నాశనం చేశారని, తన స్వప్రయోజనాల కోసం ఉపయోగించుకున్నారని విమర్శించారు. సమాజ్ వాది పార్టీ-ఇండియా అలయన్స్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో 'లోకసభ ఎన్నికలు-2024, రాజ్యాంగ పరిరక్షణ' అనే అంశంపై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. దేశంలో అత్యధికంగా ఉన్న హిందువుల ద్రోహి నరేంద్రమోదీ అని ఆయన ధ్వజమెత్తారు. ప్రభుత్వ రంగ సంస్దలను ప్రైవేటు పరం చేస్తున్నారని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించలేదని, స్వామినాధన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయలేదని, దళారుల ప్రయోజనాలను కాపాడుతున్నారని, విపరీతంగా పెట్రోల్, డిజీల్ ధరలను పెంచారని, అదానీ, అంబానీల కోసం పాటు పడుతున్నారని ఆయన నిశితంగా విమర్శించారు. ఈ ఎన్నికల్లో బిజెపిని ఓడించి ఇండియా కూటమిని గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశానికి సమాజ్ వాది పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎస్.సింహాద్రి అధ్యక్షత వహించగా ప్రొఫెసర్ తిరుమలి, ప్రొఫెసర్ విశ్వేశ్వర్‌రావు, సమన్న, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## 40 ఏళ్లు దాటిన మహిళలు క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాలి

సైఫాబాద్, మే 6 ప్రభాతవార్త: దేశంలో రోజురోజుకు పెరిగిపోతున్న క్యాన్సర్ వ్యాధిని నిరోధించడానికి 40 సంత్సరాలు దాటిన ప్రతి మహిళా రొమ్ము, గర్భాశయం, అండాశయంను ప్రతి నెలకొకసారి తనిఖీ చేసుకుంటూ ఏడాదికొకసారి పరీక్షలు చేయించుకోవా లని కిమ్స్ ఆసుపత్రి సీనియర్ మెడికల్ అంకాలజిస్ట్ డాక్టర్ కృపా బజాజ్ సూచించారు. అంతర్జాతీయ మదర్స్ డేని పురస్కరించుకుని సోమవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మనకోసం, కుటుంబం కోసం, ఆరోగ్యం కోసం పరీక్షలు చేయించుకుంటే కొత్తగా ఏమైన గడ్డలు వస్తున్నది, పొట్టనొప్పి ఉబ్బరంగా ఉన్న వెంటనే డాక్టర్లను సంప్రదించాలని సూచించారు. క్యాన్సర్ వ్యాధి అంటే అందరు బయపడుతున్నారని, తమ జీవితాలు అయిపోయనట్లుగా బాధపడు తున్నారని, మొదటి దశ, రెండోవ దశలో క్యాన్సర్‌ను గుర్తిస్తే ప్రస్తుతం ఉన్న అత్యధునిక శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానంతో నయం చేయవచ్చునని ఆమె తెలిపారు. ప్రస్తుతం ఎండలు విపరీతంగా కాస్తున్న నేపథ్యంలో మనిషి శరీరంలో నీరు తగ్గిపోయే అవకాశం అందరిలో ఉంటుందని, రోజుకు మూడు లీటర్లు నీరు ఒకేసారి తాగకుండా కొద్దికొద్దిగా తాగుతూ కొబ్బరి నీరు, మజ్జిగ తాగాలని ఆమె సూచించారు.

## ఓటు హక్కును తప్పని సరిగా సద్వినియోగం చేసుకోవాలి

**తెలంగాణ ప్రవాసి సమాజ్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు సుభాష్ అగర్వాల్**




**ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ప్రమాణం చేస్తున్న ప్రవాసి సమాజ్ సంస్థ ప్రతినిధులు సుభాష్ అగర్వాల్ తదితరులు**

కంటోన్మెంట్, మే 6 ప్రభాత వార్త: ప్రజా స్వామ్య దేశంలో ఓటు హక్కు ఎంతో విలువైందని, ఈ ఎన్నికల్లో తమ విలువైన ఓటును తప్పని సరిగా సద్వినియోగం చేసుకొని మంచి వ్యక్తులను ఎన్నుకోవాలని తెలంగాణ ప్రవాసి సమాజ్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు సుభాష్ అగర్వాల్ పిలుపునిచ్చారు. అదివారం రాత్రి మట్‌పోర్ట్‌లోని సంస్థ కార్యాలయంలో నిర్వహించిన ఓటు ప్రధాన్యతపై నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆమె ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ప్రజా సస్వామ్యదేశంలో ఓటు ఎంతో విలువైందని, మద్యానికి,డబ్బులకు, మాయమాటలకు దాసోహం కాకుండా సమాజానికి ఉపయోగపడు వ్యక్తులను ఎన్నుకోవాలన్నారు. ఓటు హక్కును తమ బాధ్యతగా గుర్తించి ఉపయోగించుకోవాలన్నారు. ఈ లోక్ సభ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగంచుకుంటామని ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు ఆర్.ఎన్.గుప్త, అజయ్ అగర్వాల్, శ్రీ క్రిష్ణ శర్మ, అరుణ్ డకోటియా, నరేందర్ శర్మ పాల్గొన్నారు.

## ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలి



**పిఆర్‌సి కమిటి ప్రతినిధులను కలిసి టిఎన్‌జిఓ కేంద్ర,నగర నాయకులు జగదీష్,ఎస్.ఎం.ముజీబ్ హుస్సేనీ**

గన్‌ఫౌండ్రి, మే 6 ప్రభాతవార్త: ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని పిఆర్‌సి కమిటిప్రతినిధులను తెలంగాణ నాన్ గజిటెడ్ కేంద్రసంఘం, హైదరాబాద్ జిల్లా కమిటి ఆద్వర్యంలో కలిశారు. ఈమేరకు పిఆర్‌సి కమిటి చైర్మన్ శివశంకర్‌ను కలిసి ఉద్యోగుల డిమాండ్లను విన్నవించారు. మెడికల్ ఇన్వాల్యుడేషన్‌పై రిటైర్ అయిని ఉద్యోగుల పిల్లలకు కంపెస్సనేట్ అపాయింట్మెంట్‌పై వెంటనే ఆదేశాలు జారీ చేయాలని,కంట్రిబ్యూటర్ పెన్షన్‌స్కీం ఎత్తివేసి,పాతపెన్షన్ విధానం అమలు చేయాలని,కాంట్రాక్ట్,ఔట్‌సోర్సింగ్‌లో పని చేస్తున్న ఉద్యోగులను వెంటనే రెగ్యులైరేషన్ చేయాలని తెలంగాణ నాన్‌గజిటెడ్ కేంద్రసంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్, హైదరా బాద్ జిల్లా అధ్యక్షులు ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీ,రంగారెడ్డిజిల్లా అధ్యక్షులు లక్ష్మన్, ంంద్రసంఘం నాయకులు కస్తూరి వెంకట్,ముత్యాల సత్యనారాయణగౌడ్,కొండల్‌రెడ్డి, సిటిఅధ్యక్షులుకె.శ్రీకాంత్, డ్రైవర్ అసోసియేషన్ అద్యక్షులు,కార్యదర్శులు విన్నవించారు.కాగా ప్రైవేట్‌ఆసుపత్రిలో హెల్త్‌కార్డులు అమలు అయ్యేవిధంగా ఆదేశాలు జారీ చేయాలని పిఆర్‌సి కమిటి చైర్మన్ శివశంకర్‌కు విన్నవించారు.

## భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

కెపిహెచ్‌బి కాలనీ, మే 6, ప్రభాతవార్త : శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్‌గౌడ్ సమక్షంలో ఆల్విన్‌కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని శివమ్మా కాలనీకి చెందిన వందల మంది కాలనీ వాసులు సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జగదీశ్వర్‌గౌడ్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంజీవ్ రెడ్డి, దొడ్ల రామకృష్ణగౌడ్, సమ్మారెడ్డి, అనిల్‌రెడ్డి, శివరాజ్‌గౌడ్, సిహెచ్.భాస్కర్, పాండుగౌడ్, నరసింహులు, సిద్దయ్య, జె.నరసింహులు, గిరి, యాదగిరి, సంగమేస్, అగ్రవాసు, బాలస్వామి, మహేష్, నాగేశ్వరరావు, దుర్గేష్, నవీన్‌కుమార్, సతీష్, బుచ్చయ్య, కనకరావు, పుష్పలత, శివలీల, రమేశ్వరి, ప్రమీల, సబితా, నందిని రేణుక, కృష్ణవేణి, బాలమని, సురేఖ, ద్రైపతి పాల్గొన్నారు.

**ఆల్విన్‌కాలనీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరికలు**

చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి సమక్షంలో ఆల్విన్‌కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ఉద్యమ యువ నాయకుడు జి.ప్రదీప్‌రెడ్డి తన అనుచరులతో కలిసి సోమవారం కాంగ్రెస్ కండువ కప్పుకుని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి పార్టీ కండువా వేసి సాదరంగా కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నరేందర్‌రెడ్డి, దొడ్ల రామకృష్ణగౌడ్, అనిల్‌రెడ్డి, ప్రేమ్ చంద్‌రెడ్డి, సతీష్, పృధ్వీ, ప్రభు, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## గుడిమల్కాపూర్ హత్యకేసులో నిందితుడి అరెస్ట్

హైదరాబాద్, మే 6 , ప్రభాతవార్త: గుడిమల్కాపూర్ ప్రాంతంలో ఫోన్ దొంగతనానికి ప్రయత్నించి, ప్రతిఘటించిన పాదచారుడిని హత్య చేసిన నిందితుడిని స్థానిక పోలీసుల సహకారంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. టాస్క్‌ఫోర్స్ ఇన్స్‌పెక్టర్ బాలస్వామి తెలిపిన వివరాల ప్రకారం, గత మంగళవారం అర్ధరాత్రి గుడిమల్కాపూర్ ప్రాంతంలోని ద్విచక్రవాహనంపై వచ్చిన ఇద్దరు దుండుగలు పాదచారుడు మొహమ్మద్ సానాఉల్లా(24) వద్ద ఫోన్ లాక్కునే ప్రయత్నంలో జరిగిన పెనుగులాటలో భాగంగా, వారిలో ఒకడు పాదచారుడిని కత్తితో పొడిచి హత్య చేశాడు. హత్య చేసిన వ్యక్తి టోలీచౌకీ ప్రాంతంలో చికెన్ షాప్‌లో పనిచేసే మహమ్మద్ అజిజ్ ఖురేషీ ఊరఫ్ సోహేలీ(19)గా పోలీసులు గుర్తించారు. అజిజ్ ఖురేషీకి గతంలో నేర చరిత్ర ఉందనీ, ఏడు వేరు వేరు కేసులో అతడు నిందితుడిగా ఉన్నట్లు పోలీసులు స్పష్టం చేశారు. అతని వద్ద నుండి రెండు కత్తులు, ఒక ద్విచక్రవాహనం, మూడు చారవాణులూ స్వాధీనం చేసుకున్నారు. ఫోన్ కోసం హత్య చేసేముందు నిందితులు వాడిన ద్విచక్రవాహనం హోండా డియో బైక్ కెపీహెచ్‌బీ ప్రాంతంలో దొంగతనానికి గురైనదిగా తెలిపారు. గుడిమల్కాపూర్‌లో హత్య చేయడానికి మునుపు అదే రోజు మధ్యాహ్నం ఆరంఘర్ ప్రాంతంలో మరో సెల్‌ఫోన్ స్నాచింగ్‌కి నిందితుడు పాల్పడినట్లు పోలీసులు పేర్కొన్నారు.

## నగరంలో బైక్ దొంగల ముఠా అరెస్ట్

హైదరాబాద్, మే 6, ప్రభాతవార్త: నగరంలో ద్విచక్రవాహనాలు దొంగిలించే ముఠాను పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో సౌత్‌ఈస్ట్ జోన్ పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా అరెస్ట్ చేసిన వైనం సోమవారం చోటుచేసుకుంది. చోరీకి పాల్పడుతున్న సమయంలో ఇద్దరు నిందితులనీ గమనించిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. నిందితులను శ్యాం బిలాల్‌గా, రాసూరి సుఖేశ్వర్ ఊరఫ్ లోకేష్‌గా గుర్తించారు. వారి వద్దనుంచి 14 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ వాహనాలు మధురానగర్, పొట్టి శ్రీరాములు నగర్, మీర్‌పేట్, రాజేంద్రనగర్, హుమయూన్ నగర్, పటాన్ చెఋవు, గుడిమల్కాపూర్, అబిడ్ రోడ్డు, సరూ ర్ నగర్, చాంద్రాయణగుట్ట తదితర పోలీస్‌స్టేషన్ల పరిధిలో చోరీకి గురైనట్లు తెలిపారు. నగర కమీషనర్ కొత్తకోట శ్రీనివా సరెడ్డి స్పందించారు. నిందితులు శ్యాం, లోకేష్‌లు విలాసవం తమైన జీవనశైలికి అలవాటుపడి, నగరంలో బైక్‌లు, స్కూటర్ల దొంగతనాలకు పాల్పడుతున్నారని తెలిపారు. వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పేర్కొన్నారు.

## గాంధీ ఆస్పత్రిలో అరుదైన చికిత్స

సికింద్రాబాద్, మే 6 ప్రభాతవార్త : సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రిలో 11 సంవత్సరాల బాలికలో ద్వైపాక్షిక ఫియోక్రోమోసైటోమా కేసుకు లాపరోస్కోపిక్ బైలేటరల్ అడ్రినెలెక్టమీని విజయవంతంగా నిర్వహించారు. పీడియాట్రిక్ సర్జరీ విభాగం ప్రొఫెసర్, హెచ్‌ఓడీ డాక్టర్ కె. నాగార్జున నేతృత్వంలోని ఈ ఘనతను సాధించారు. నాందేడ్ నివాసి సంధ్య (11) అనియంత్రిత రక్తపోటు, తలనొప్పి, మైకము, చెమట, వాంతులతో గాంధీ ఆస్పత్రికి తరలించారు. సిటీస్కాన్‌లో బైలేటరల్ అడ్రినల్ ఫియోక్రోమోసైటోమా ఉన్నట్లు గుర్తించారు. ఫియోక్రోమోసైటోమా అనేది అడ్రినల్ మెడుల్లా నుండి ఉత్పన్నమయ్యే బాల్యంలోని అసాధారణ కణితి. ఈ వ్యాధి 5లక్షల మంది పిల్లల్లో ఒక్కరికి మాత్రమే కనిపిస్తుంది. సుమారు 10శాతం ఫియోక్రోమోసైటోమా కుటుంబ సంబంధమైనది. 10శాతం కంటే తక్కువ పిల్లల్లో ద్వైపాక్షిక ఫియోక్రోమోసైటోమా వచ్చే అవకాశం ఉంటుంది. ఫియోక్రోమోసైటోమా అధిక రక్తపోటు ఉన్న పిల్లలలో 70 నుంచి 90శాతం వరకు కొనసాగుతుంది. సంధ్య తల్లి వైపు అత్త, మామా, తాతకు ఈ వ్యాధి ఉన్నట్లు గుర్తించారు. ఈనెల 4న సంధ్యకు కుడి అడ్రినల్ సిరను కత్తిరించడం, లాపరోస్కోపిక్గా కణితిని విజయవంతంగా తొలగించారు. పీడియాట్రిక్ సర్జరీ విభాగం ప్రొఫెసర్, హెచ్‌ఓడీ డాక్టర్ కె. నాగార్జున, డాక్టర్ ఎస్. శ్రీనివాస్, డాక్టర్ అశ్రిత్‌రెడ్డి, డాక్టర్ పి. మనోజ్‌రెడ్డి, డాక్టర్ హర్ష, ఆవుల వివిధ విభాగాలకు చెందిన వైద్యులు మురళీధర్,పద్మావతి, జార్జ్, అజయ్ మోహన్, విజయ్‌శేఖర్‌రెడ్డి, శాంతిశ్రీ, జాస్మిన్, సూపరింటెండెంట్ డాక్టర్ ఎం. రాజారావుల సహకారంతో ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేశారు.



## ఉజ్జయినీ మహాకాళీ ఆలయంలో ఎమ్మెల్యే తలసాని దంపతుల పూజలు

బేగంపేట, మే 6,ప్రభాతవార్త : సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయంలో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆయన సతీమణి స్వర్ణతో కల్సి పూజలు నిర్వహించారు.తమ వివాహ వార్షికోత్సవం సందర్భంగా మంత్రి దంపతులు అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.పూజల అనంతరం ఆలయ పండితులు వారిని వేద మంత్రాలతో ఆశీర్వదించి తీర్ధ ప్రసాదాలను అందజేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులకు పలువురు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ పూజలలో బీఆర్ఎస్ నాయకులు రాంగోపాల్‌పేట మాజీ కార్పోరేటర్ అత్తెల్లి మల్లిఖార్జున్ గౌడ్, అత్తెల్లి శ్రీనివాస్‌గౌడ్,కొసికె కిషోర్,ఆంజనేయులు, ఆకుల హరికృష్ణ,నాగులు,మహేష్ ,మహేందర్,అరుణ్ భట్, ఓదెల సత్యనారాయణ,జగదీష్ ప్రసాద్ వర్మ, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌ను ఉపయోగించుకోవాలి

**నార్త్‌జోన్ ట్రాఫిక్ ఎసిపి జీ.శంకర్‌రాజు**



**పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కు వినియోగించుకున్న నార్త్‌జోన్ ట్రాఫిక్ ఏసీపీ శంకర్‌రాజు**

బేగంపేట, మే 6,ప్రభాతవార్త : ఉద్యోగులంతా పోస్టల్ బ్యాలెట్ ను ఉపయోగించుకోవాలని నార్త్‌జోన్ ట్రాఫిక్ ఏసీపీ జీ.శంకర్ రాజు అన్నారు.పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా తన ఓటు హక్కును జేఎన్‌టీయూ కూకట్‌పల్లి మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గంలో ఆయన ఉపయోగించుకున్నారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడతూ ప్రతి ఒక్కరూ వారి ఓటు హక్కును తప్పని సరిగా ఉపయోగించుకోవాలని సూచించారు.


## లారీ ఓనర్స్ అసోసియేషన్ పోస్టర్ ఆవిష్కరణ



**తెలంగాణ లారీ ఓనర్స్‌అసోసియేషన్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి,మంత్రి కొండా సురేఖ**

బేగంబజార్, మే 6 ప్రభాతవార్త: ప్రస్తుతం జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా తెలంగాణ లారీ ఓనర్స్ అసోసియేషన్ కాంగ్రెస్ పార్టీకి పూర్తి మద్దతు తెలిపారు. ఈమేరకు ముఖ్యమంత్రి నివాసంలో తెలంగాణ లారీ ఓనర్ అసోసియేషన్ రూపొందించిన పోస్టర్‌ను తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి,మంత్రి కొండా సురేఖచేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 13వతేదిన జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీకి లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కాంగ్రెస్ ఓటు వేసే విధంగా ప్రజలకు విన్నవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్నాథ్‌రెడ్డి, చైర్మన్ శ్రీనివాస్‌రామినేని, ప్రతి నిధులు ఎ.రామారావు, సాధిక్,దుర్గాప్రసాద్, గణేష్‌యాదవ్,చాంద్‌మహ్మద్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు మద్దతు తెలిపిన వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ



**విలేకర్ల సమావేశంలో పాల్గొన్న వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా ప్రతినిధులు మహ్మద్ వసీం,ఖాలీద్ నవీద్, జలాలుద్దీన్ జాఫర్,మహ్మద్ రిఆజ్**

చార్మినార్,మే 6 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి,హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఎంఐఎంకు వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ తమ మద్దతును ప్రకటించింది.బజార్‌ఘాట్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ ప్రధాన కార్యదర్శి మహ్మద్ వసీం,రాష్ట్ర నాయకులు ఖాలీద్ నవీద్, అధికార ప్రతినిధి,మహ్మద్ నసీరుల్లా, రాష్ట్ర నాయకులు సయ్యద్ జలాలుద్దీన్ జాఫర్,జిహెచ్ఎంసి అధ్యక్షులు మహ్మద్ రియాజ్‌లు మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి,హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఎంఐఎంకు మద్దతును ఇస్తున్నదని తెలిపారు.

## కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి : జంపనప్రతాప్



**1వ వార్డు సంచారపురి కాలనీ వాకర్స్‌తో సమావేశమైన శ్రీగణేష్, జంపనప్రతాప్ తదితరులు**

కంటోన్మెంట్, మే 6 ప్రభాతవార్త: లోక్ సభ, కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తేనే అభివృద్ధి జరుగుతుందని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. సోమవారం 1వ వార్డులోని సంచారపురి కాలనీ పార్కులో వాకర్స్‌ప్రతినిధులతో ఆయన సమావేశమైయ్యారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతా రెడ్డి, అసెంబ్లీ అభ్యర్థి శ్రీగణేస్‌లను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మర్రి అమరేందర్ రెడ్డి, ముప్పిడి మధుకర్, అరుణ్ యాదవ్, ప్రభుగుప్త తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా గౌడ అభ్యర్థులు గెలిపించాలి

**అయిలి వెంకన్నగౌడ్**

హైదరాబాద్, మే 6,ప్రభాతవార్త: పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న గౌడ అభ్యర్ధులను పార్టీలకు అతీతంగా గెలిపించాలని గౌడ కల్లుగీత వృత్తిదారుల సంఘం రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్ అన్నారు. సికింద్రాబాద్‌లో బిఆర్ఎస్ నంచి పోటీచేస్తున్న పద్మారావుగౌడ్, భువనగిరిలో బిజెపి నుంచి పోటీచేస్తున్న బూరనర్సయ్యగౌడ్‌లకు బడుగు బలహీనవర్గాలు ,దళితబహుజనులు ఐక్యమై గెలిపించాలన్నారు. పద్మారావుగౌడ్ ఎక్సైజ్ మంత్రిగా ఎన్నో ఏళ్లుగా మూతపడిన కల్లుదుకాణాలును తెరిపించి చెట్ల పన్ను రద్దు చేశారన్నారు. అలాగే బూర నర్సయ్యగౌడ్ తెలంగాణ ఉద్యమంలో డాక్టర్ జేఏసీ ఏర్పాటు చేసి ప్రజల కోసం అనునిత్యం పరితపించే నాయకుడన్నారు. కావున వీరి గెలుపుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## 'అవినీతిలో కూరుకుపోయిన బిజెపి' పుస్తకావిష్కరణ




**పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న రవికుమార్, ఎస్.బాల్‌రాజ్ తదితరులు**

సైఫాబాద్, మే 6 ప్రభాతవార్త: కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చి దశాబ్దం పూర్తి చేసుకున్న సందర్భంలో జరుగుతున్న లోక్‌సభ ఎన్నికల్లో బిజెపిని ఓడించాలని, ఈ దేశానికి పట్టిన ప్రధాని నరేంద్రమోదీ దుష్ట పాలనకు చరమగీతం పాడాలని తెలంగాణ పీపుల్స్ జెఎసి కమిటి కో-కన్వీనర్, ప్రముఖ విశ్లేషకులు కన్నెగంటి రవికుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం సత్యనారాయణరెడ్డి భవన్‌లో ఎఐటియుసి రాష్ట్ర సమితి ప్రచురించిన 'అవినీతి ఊభిలో కూరుకుపోయిన బిజెపి' అనే పుస్తకావిష్కరణ సభలో ఆయన మాట్లాడారు. ఈ ఎన్నికల్లో బిజెపిని ఓడించి ఇండియా కూటమిని గెలిపించడం ద్వారా ప్రజా ప్రభుత్వాన్ని, ప్రజాస్వామ్య విలువలను, రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను కాపాడుకోవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎండి యూసఫ్, ఎస్.బాల్‌రాజ్, ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నర్సింహ్మా పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలకు ప్రతిరూపం కులనిర్మూలన

**విశ్రాంత ఐపిఎస్ అధికారి చెన్నూరు ఆంజనేయరెడ్డి**



**కులనిర్మూలన గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న ఆంజనేయరెడ్డి, కె.కె.రాజా, సత్తయ్య**

రవీంద్రభారతి, మే 6 ప్రభాతవార్త : భారతరత్న డా. బి.ఆర్.అంబేద్కర్ ఆశయాల్లో ఒకటి కులనిర్మూలన అని విశ్రాంత ఐపిఎస్ అధికారి చెన్నూరి ఆంజనేయరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో ద బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా (బిఎస్ఐ), తెలంగాణ శాఖ వారి ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో డా. బి.ఆర్.అంబేద్కర్ రచించిన కులనిర్మూలన గ్రంథావిష్కరణ, ప్రముఖ బుద్ధిస్ట్, రచయిత డి.చంద్రశేఖర్ సంస్మరణ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన విశిష్ట అతిథులు ప్రముఖులు పిఎస్ఎన్.మూర్తి, డా. బి.సత్తయ్య, కె.కె.రాజా, బిఎస్ఐ సభ్యులు ఎన్.నర్సింహ, సంజీవరెడ్డి, వరుణ్‌కుమార్, నల్లబాబు, యాదగిరిరావు, సురేష్ తదితరులతో డా. బి.ఆర్.అంబేద్కర్, డి.చంద్రశేఖర్‌ల చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళుర్పించారు. అనంతరం డా. బి.ఆర్.అంబేద్కర్ రచించిన (అన్నిహిలేషన్ ఆఫ్ క్యాస్ట్) కులనిర్మూలన ఆంగ్లమూలం; డి.చంద్రశేఖర్ అనువాదం; చక్రవర్తి సంపాదకత్వంలో ప్రచురించిన కులనిర్మూలన గ్రంథాన్ని ఆవిష్కరించి దీనిని 1969లో ప్రముఖ రచయిత బోయి భీమన్న మొదటిసారి తెలుగులోని అనువదించారని, ఆనాటి నుండి 20కిపైగా పునర్ముద్రణలు పొందినా మూల రచనలో డా. బి.ఆర్.అంబేద్కర్ వెలిబుచ్చిన భావాలను వెల్లడించడం అవసరమనిపించి ఈ గ్రంథాన్ని వెలువరించడం జరిగిందన్నారు. చివరిగా చంద్రశేఖర్ కుమారుడు, కుమార్తెలు ఆయన సంస్మరణలో బుద్ధభూమి ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు.

## పోతురాజు వేషాధారుడు మృతి



**మృతి చెందిన పోతురాజు దినేష్**

బేగంపేట, మే 6, ప్రభాతవార్త : సికింద్రాబాద్ లష్కర్ బోనాలకు ఎంతటి ప్రాముఖ్యత ఉందో అందరికీ తెల్సిందే.బోనాల జాతర సమయంలో శ్రీ ఉజ్జయినీ మహాకాళీ అమ్మవారి ఆలయం వద్ద పోతురాజుల సందడి కన్పిస్తుంది. ఈ పండుగలో ఒళ్లంతా పసుపు పూసుకుని కళ్లకు నల్లటి కాటుక తో,నోట్లో నిమ్మకాయ పెట్టుకుని, చేతిలో కొరడా పట్టుకుని బోనం వెంట నడుస్తూ వివిధ రకాలైన విన్యాసాలు చేస్తుంటారు పోతురాజులు. సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ ఆలయం వద్ద అమ్మ వారి జాతరలో పోతురాజు వేషం వేసే దినేష్ సోమవారం తుదిశ్వాస విడిచారు. దినేష్ మోండా మార్కెట్ పరిధిలో నివాసం ఉంటున్నారు. అతనికి భార్య ఇద్దరు సంతానం ఉన్నారు. గత కొంత కాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న దినేష్ 6వతేదీన తుదిశ్వాస విడిచారు.ఆయన మృతి వార్త తెల్సుకున్న స్థానికులు,అతని మిత్రులు సోషల్ మీడియాలో ఆయనకు శ్రద్ధాంజలి ఘటిస్తూ పోస్టులు పెట్టారు.దినేష్ (పోతురాజు)గా గడచిన 21సంవత్సరాలుగా పోతురాజు వేషం వేస్తున్నాడు.అమ్మ వారు తనను పోతురాజు వేషం కట్టమని చెప్పిందని,అప్పటి నుంచి ఇలా చేస్తున్నానని చెప్పేవాడు.దినేష్ చక్రవాకం తో పాటు పలు టీవీ సీరియల్స్ లో కూడా నటించాడు.దినేష్ పోతురాజు మృతితో లష్కర్ ప్రాంతంలో ఆయన్ను అభిమానించే మిత్రులు,ఆత్మీయులు తమ సంతాపాన్ని తెలియజేసారు.

## బీరప్ప ఆలయం సమీపంలో వ్యక్తి మృతి



బేగంపేట,మే 6,ప్రభాతవార్త : బేగంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని అన్నానగర్ చౌరస్తా బీరప్ప ఆలయం సమీపంలో వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన జరిగింది.ఈ సంఘనటపై అన్నానగర్‌కు చెందిన బి.మహేందర్ సెంట్రింగ్ పనులకు వెళ్తుండగా గుర్తించాడన్నారు. అతని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసారు.పోలీసుల కధనం మేరకు వివరాలిలా ఉన్నాయి.ఈ నెల 2వతేదీన స్థానికంగా ఉండే మహేందర్ సెంట్రింగ్ పనులకు వెళ్తుండగా గుర్తు తెలియని వ్యక్తి బీరప్ప ఆలయం సమీపంలోని అన్నానగర్ చౌరస్తాలో పడిపోయి ఉన్నట్లు పోలీసులకు సమాచారం ఇచ్చాడన్నారు.వెంటనే ఆ ప్రాంతానికి చేరుకుని 108కి సమాచారం ఇచ్చామన్నారు.అతన్ని పరిక్షించిన 108 సిబ్బంది అతను చనిపోయినట్లుగా చెప్పారన్నారు.మృతుడి వయసు సుమారు 40నుంచి 45సంవత్సరాలు ఉంటుందని,ఎత్తు 5.5అడుగులు ఉంటాడని,ఒంటిపై ఫ్యాంటు ఉందన్నారు.మృతుని గురించి స్థానికంగా విచారించగా గడచిన 4నెలలుగా బీరప్ప ఆలయం వద్దనే పడుకుంటున్నాడని,కూలీ పనులకు వెళ్తుంటాడని చెప్పారన్నారు. మృతుని ఆచూకి తెల్సిన వారు బేగంపేట పోలీసులను సంప్రదించాలని సబ్ ఇన్స్‌పెక్టర్ నాగరాజు తెలిపారు.

## బిజెపిని ఎండట్టేందుకు రైతాంగం సిద్దమవ్వాలి

**సంయుక్త కిసాన్ మోర్చ పిలుపు**



**ప్రెస్‌క్లబ్‌లో అభివాదం చేస్తున్న సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ నాయకులు**

హైదరాబాద్, మే 6,ప్రభాతవార్త: రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయని బిజెపిని మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ఎండగట్టేందుకు రైతాంగం సిద్ధం కావాలని సంయుక్త కిసాన్ మోర్చా పిలుపునిచ్చింది. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావవేశంలో అఖిలభారత నాయకులు డాక్టర్ విజ్జు కృష్ణన్, రాయల చంద్రశేఖర్, రాష్ట్ర నాయకులు సుంకెట అవినాశ్‌రెడ్డి, టి.సాగర్ తదితరులు హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి అధికారంలో ఉన్న పదిసంవత్సరాల కాలంలో రైతులు, వ్యవసాయ కూలీలు, దినసరి కూలీలు, 4.24లక్షలమంది అత్మహత్యలు చేసుకున్నాం న్నారు. వీటి నివారణకు ఈపదిసంవత్సరాల కాలంలో నిర్దిష్టమైన చర్యలు తీసుకోకపోగా వ్యవసాయరంగాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు పూనుకుందన్నారు. కరోనా కాలంలో తీసుకువచ్చిన మూడు వ్యవసాయ చట్టాలు, విద్యుత్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా 13నెలలపాటు సుదీర్ఘ పోరాటం జరపాల్సిన వచ్చిందన్నారు. అలాగే కనీస మద్దతు ధరచట్టం చేస్తామని, రుణమాఫీ చేస్తామని విద్యుత్ సరవణ బిల్లును రైతులతో మాట్లాడకుండా పార్లమెంట్‌లో పెట్టమని చెప్పినప్పటికి వాటిని అమలు చేయలేదన్నారు. కావున ఈపార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి తగిన బుద్ధి చెప్పాలని వారు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సాగర్, వి.ప్రభాకర్, విస్సా కిరణ్, మామిడాల బిక్షపతి, జక్కుల వెంకటయ్య, ఆర్.వెంకటరాములు తదితరులు పాల్గొన్నారు.

## వైశ్యయూత్ అసోసియేషన్ అధ్యక్షుడిగా చిన్నారామయ్యగారి అరుణ్‌కుమార్



**వైశ్యయూత్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేస్తున్న చిన్నారామయ్యగారి అరుణ్‌కుమార్**

చిక్కడపల్లి,మే 6 ప్రభాతవార్త: భాగ్యనగర్ వైశ్యయూత్ అసోసియేషన్ అధ్యక్షుడిగా చిన్నారామయ్యగారి అరుణ్‌కుమార్ సోమవారం ప్రమాణస్వీకారంచేశారు. సహకార్యవర్గ సభ్యులతో కలిసి ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా అరుణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించడంతో పాటు ప్రభుత్వ విద్యాలయాలకు అవసరమైన వస్తుసామగ్రిని అందించడంతో పాటు లాప్‌టాప్‌లు బహుకరించడం జరుగుతుంద న్నారు. ముఖ్యఅతిథిగా హాజరు కావాల్సిన టిఎస్ఆర్‌టిసి మేనేజింగ్ డైరెక్టర్ వీసీ.సజ్జన్నార్ నూతన కార్యవర్గాన్ని అభినందిస్తూ సందేశం పంపారు. ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు జీవిఎన్.రాజు కీలక ప్రసంగం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థాపక అధ్యక్షుడు డాక్టర్ ఎర్రంశెట్టి రవికాంత్, పూర్వ అధ్యక్షుడు రాహుల్, డివిఎస్‌పి.గుప్తా, దివ్వెల మురళీ, కస్తూరి శివప్రసాద్ పాల్గొనగా ప్రాజెక్టు చైర్మన్ మర్యాద రాజేంద్రప్రసాద్, నూకల నాగరాజు, పర్యవేక్షణ చేయగా కూర ధీరజ్ వందన సమర్పణ చేశారు.

## నేడు సంగారెడ్డికి తమిళనాడు బిజెపి అధ్యక్షుల రాక

**సంగారెడ్డి టౌన్, మే 6, ప్రభాతవార్త:**
మెదక్ పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి, ప్రముఖ న్యాయవాది మాధవనేని రాఘునందన్‌రావుకు మద్దతుగా ప్రచారం చేసేందుకు భారతీయ జనతా పార్టీ తమిళనాడు రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఐఏఎస్ అధికారి అన్నమలై సంగారెడ్డి పట్టణానికి వస్తున్నట్లు పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఉదయం 9 గంటలకు కింది బజార్‌లోని ఆంజనేయస్వామి ఆలయం నుంచి భారీ బైక్ ర్యాలీ ప్రారంభమై పోతిరెడ్డిపల్లి చౌరస్తాలోని పిఎస్ఆర్ గార్డెన్ వరకు బైక్ ర్యాలీ కొనసాగుతుందన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, బిజెపి అభిమానులకు బిజెపి రాష్ట్ర నాయకులు కొండాపురం జగన్, చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శులు మాణిక్‌రావు, రాజశేఖర్‌రెడ్డి, నాయకులు ప్రవీణ్, శ్రీనివాస్, రవిశంకర్, ద్వారకా రవి, రాములులు వినతి చేశారు.

## బిజెపిలో చేరిన బిఆర్ఎస్ శ్రేణులు

### -కండువాలు కప్పిన ఎంపి అభ్యర్థి రఘునందన్‌రావు

**పాపన్నపేట, మే 6, ప్రభాతవార్త:** బిఆర్ఎస్‌నాయకులు, బిర్ఎస్ మద్దతు తో గెలిచిన మాజీ సర్పంచ్‌లు సోమవారం మెదక్ బిజెపి ఎంపి అభ్యర్థి మాధవనేని రఘునందన్‌రావు సమక్షంలో భారతీయ జనతాపార్టీలో చేరారు. పార్టీలో చేరిన పాపన్నపేట, నామ్మాపూర్, పొడిచన్‌పల్లి మాజీ సర్పంచ్‌లు ఇమ్మానియేల్, గుడ్డి అంజయ్య, జ్యోతి సంజీవరావులు తమ అనుచరులతో ఎంఇ అభ్యర్థి రఘునందన్‌రావు సమక్షంలో చేరగా రఘునందన్‌రావు పార్టీ కండువాలు కప్ప స్వాగతం పలికారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ, పార్టీ మండల అధ్యక్షులు బి కొండ రాములు, మాజీ మండల అధ్యక్షులు వడ్ల సంతోష్ చారి, ఉపాధ్యక్షులు బొక్కల భాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపి వైద్యుడికి అండగా నిలిచిన మంత్రి పొన్నం ప్రభాకర్

**అక్కన్నపేట,మే6,ప్రభాతవార్త**
అక్కన్నపేట మండల కేంద్రానికి చెందిన ఆర్ఎంపి వైద్యులు నారదాసు రమేష్ గత నెల 24వ తేదీన బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో వారి కుటుంబ సభ్యులు హన్మకొండ లోని ప్రయివేట్ ఆసుపత్రికి తరలించారు.ఈ విషయాన్ని హుస్నాబాద్ శాసనసభ్యులు,రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి కుటుంబ సభ్యులు తీసుకెళ్లారు.వెంటనే స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రమేష్ వైద్య ఖర్చుల నిమ్మిత్తం ఆసుపత్రి ఎస్టిమేషన్ ద్వార రూ 2లక్షల 20వేలు ప్రభుత్వం నుండి మంజూరి చేయగా ఈ నిధులతో చికిత్స పొందుతున్న రమేష్ కోలకుంటున్నారని వారు కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా రమేష్ కుటుంబ పభ్యులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్‌లతో పాటు సహకరించిన మాజీ సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి రమేష్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఈవీఎం మిషన్ల సప్లిమెంటరీ రాండమైజేషన్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
లోక్ సభ ఎన్నికల ప్రక్రియలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో ఈవీఎం మీషన్ల సప్లిమెంటరీ రాండమైజేషన్ ప్రక్రియను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి సమావేశం నిర్వహించారు. సప్లిమెంటరీ రాండమైజేషన్‌లో జిల్లాలోని 4 నియోజకవర్గాలకు 11 బ్యాలెట్ యూనిట్లు, 10 కంట్రోల్ యూనిట్లు, 20 వివి ప్యాడ్ యూనిట్లను అయా నియోజకవర్గ ఎఆర్‌ఓలకు పంపిణీ చేశారు. ఈవీఎం మిషన్లను పార్లమెంటు ఎన్నికల పోలింగ్ జరిగే రోజు వరకూ సంబంధిత ఏఆర్‌ఓల పరిధిలోని శాసనసభ నియోజకవర్గ కేంద్రాలలో గల స్ట్రాంగ్ రూములలో భద్రపరిచి పోలింగ్‌లో ఉపయోగిస్తారని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు విజయ్‌కుమార్, మల్లేశం, ఎలక్షన్ సూపరింటెండెంట్ మదుసూదన్, ఎలక్షన్ డీటీ శ్రీనివాస్, అపరేటర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మను చౌదరి

## వాహనాల తనిఖీల్లో రూ.14,62,000 లక్షలు సీజ్

### -వన్ టౌన్ సీఐ లక్ష్మీబాబు

**సిద్దిపేట రూరల్, మే 6, ప్రభాతవార్త :**
సిద్దిపేట పట్టణంలో సోమవారం వన్ టౌన్ సీఐ లక్ష్మీబాబు సిబ్బందితో కలిసి మున్సిపల్ కార్యాలయం ఎదురుగా సర్ప్రైజ్ వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా ఎం.రమేష్ తన మోటార్ సైకిల్‌లో ఎలాంటి అధారాలు లేకుండా రూ.8,62,000 తీసుకెళ్తుండగా సీజ్ చేసినట్లు తెలిపారు. అలాగే చౌదారం గ్రామానికి చెందిన సి.హెచ్. రాములు తన మోటార్ సైకిల్‌లో ఎలాంటి అధారాలు లేకుండా తీసుకెళ్తున్న రూ. 6 లక్షలు సీజ్ చేసినట్లు తెలిపారు. ఇద్దరి వద్ద వాహనాల తనిఖీలో రూ.14,62,000 లక్షలు సీజ్ చేసి కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ కమిటికి అప్పగించినట్లు సీఐ తెలిపారు. డబ్బులకు సంబంధించిన అధారాలు చూపించుకొని రిలీజ్ చేసుకోవచ్చునని తెలిపారు. సీపీ డా॥అనురాధా అదేశాల మేరకు లోక్ సభ ఎన్నికల్లో భాగంగా వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎలాంటి అధారాలు లేకుండా రూ.50 వేల కంటే ఎక్కువ తీసుకెళ్తే సీజ్ చేయడం జరుగుతుందన్నారు. 50 వేల కంటే ఎక్కువ డబ్బులు తీసుకెళ్తే వాటికి సంబంధించిన పత్రాలు దగ్గర ఉంచుకోవాలన్నారు.



నగదు సీజ్ చేసిన పోలీసులు

## బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల జోలికి వస్తే ఊరుకునే ప్రసక్తే లేదు

### -నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి

**కొల్చారం, మే 6 ప్రభాతవార్త:**
బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల జోలికి వస్తే ఊరుకునే ప్రసక్తే లేదని నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని చిన్నఘనపూర్ అతిథి గృహం సమీపంలో ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం గద్దె ఎన్నికల తరువాత ఆరు గ్యారెంటీల అమలులో చిత్తశుద్ధి లేదన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తల జోలికి వస్తే ఊరుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాంపల్లి గౌరీశంకర్‌గుప్త, యూత్ అధ్యక్షులు కోనాపూర్ సంతోష్‌రావు, సీడీసీ మాజీ చైర్మన్ సూరెగారి నరేందర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ పాశం శ్రీనివాస్‌రెడ్డి, ఏడుపాయల డైరెక్టర్ కొమ్మల యాదాగౌడ్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ గల్వ ఇంద్రసేనారెడ్డి, నాయకులు, బీఆర్ఎస్ నాయకులు కరెంటు రాజాగౌడ్, ముత్యం ప్రవీణ్, చౌరిగారి చిన్న రాములు, ఎండుగల కృష్ణ, దుర్గాప్రసాద్‌గౌడ్, ముత్యంగారి సంతోష్‌కుమార్, చిట్యాల యాదయ్య, సత్యనారాయణగౌడ్, ముత్యంగారి వెంకట్‌రెడ్డి, ఆరె రవీందర్, సురేష్, గంగయ్య, సత్యనారాయణగౌడ్, అరిగె విజయ్, కాశి, బీఆర్స్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గూటికి చేరిన బొమ్మ

### -పార్టీ కండువా కప్పి స్వాగతించిన ముఖ్యమంత్రి



కాంగ్రెస్‌లో చేరిన శ్రీరాంకు పార్టీ కండువా కప్పి స్వాగతిస్తున్న ముఖ్యమంత్రి

**హుస్నాబాద్,మే06,ప్రభాతవార్త**
బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ బొమ్మ శ్రీరాంచక్రవర్తి సోమవారం రోజున హైదరాబాద్‌లోని జూబ్లీ హిల్స్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసంలో హుస్నాబాద్ శాసన సభ్యులు,రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుని పార్టీలో చేరారు.పార్టీలో చేరిన శ్రీరాం చక్రవర్తికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.బొమ్మ శ్రీరాంచక్రవర్తి తండ్రి బొమ్మ వెంకన్నతో తన కుమారునిగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేశారు,గత అసెంబ్లీ ఎన్నికల ముందు హుస్నాబాద్ మాజీ శాసన సభ్యులు అలిగిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్‌లో చేరడం తిరగి జరిగిన ఎన్నికల్లో మరలా కాంగ్రెస్‌లో చేరడంతో నొచుకున్న శ్రీరాంచక్రవర్తి బిజెపిలో చేరిన విషయం తెలిసిందే.అయితే ప్రస్తుత రాజకీయ పరిస్థితులతో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్ ఆహ్వానం మేరకు బొమ్మ పార్టీలో చేరినట్లు పార్టీ వర్గాలు ధృవీకరించాయి. ఇదిలా ఉండగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బొమ్మ శ్రీరాంచక్రవర్తి పార్టీ మారడం విషయంలో ప్రభాతవార్తలో ప్రచురితమైన కథనాల తీరుపై నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పేదల సంక్షేమాన్ని కాంక్షించేది కాంగ్రెస్

### -మాజీ మంత్రి, మాజీ జడ్పీ చైర్మన్



పార్టీ కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి చంద్రశేఖర్

**ఝరాసంగం, మే 6, ప్రభాతవార్త:** పేదల సంక్షేమాన్ని కాంక్షించేది కాంగ్రెస్ పార్టీ ఒక్కటేనని మాజీ మంత్రి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి డాక్టర్ ఆగమ చంద్రశేఖర్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ సునితా హన్మంతరావు పాటిల్‌లు అన్నారు. సోమవారం మండల కేంద్రమైన ఝరాసంగంలో ఓ ఫంక్షన్ హాల్‌లో మండల పార్టీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, మాజీ జడ్పీ చైర్మన్‌లు మాట్లాడుతూ మాయమాటలు చెప్పి దోచుకున్న బిఆర్ఎస్‌ను ప్రజలు శాసన సభ ఎన్నికల్లో గుణపాఠం చెప్పారని, మరో మారు మాయ మాటలు చెబితే నమ్మవద్దన్నారు. పేదలకు భూములు పంచింది కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. దశాబ్ద కాలం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ఝరాసంగంలో ఏమైన అభివృద్ధి పనులు చేశారా అని ప్రశ్నించారు. రాజ్యాంగాన్ని మార్చే కుట్రలో ఉన్న బిజెపికి ఎన్నికల్లో తగు గుణపాఠం చెప్పాలని సూచించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హన్మంతరావు పాటిల్, ఎంపిపి అధ్యక్షులు దేవదాసు, నాయకులు హుగ్గెల్లి రాములు, జిల్లా యువజన నాయకులు ఉదయ్ శంకర్ పాటిల్, జడ్పీటిసి వెన్నెల నరేష్, నాయకులు భాస్కర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, హాఫీజ్, శంకర్ పాటిల్, షకీల్, దత్తు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు మదిలో ఏముందో..!

### -ప్రచారానికి వచ్చే అన్ని పార్టీలకు ఇదే హామీ -అభ్యర్థులకు అంతుచిక్కని వైనం



**హైదరాబాద్ మే 6 ప్రభాతవార్త**
ఎన్నికల వేళ..ఓటరు దేవుళ్లను ప్రసన్నం చేసుకునేందుకు రాజకీయ పార్టీలు తంటాలు పడుతున్నాయి.ఎన్నికల ప్రచారానికి వచ్చే అభ్యర్థులకు 'అన్నా మీకే నా ఓటు" అంటూ అందరికి అభయం ఇస్తున్నా.. అసలు ఓటరు మధిలో ఏముందో అర్థంకాక అయోమయానికి గురికావడం అభ్యర్థుల వంతవుతోంది..ఎన్నికల ప్రచారానికి కాలనీలు, బస్తీలకు వచ్చే పార్టీల అభ్యర్థులందరికీ ఆదే హామీ ఇస్తున్న ఓటర్లు..ఆసలు ఓటరు మదిలో ఏముందో అంతుచిక్కని వైనం ఏర్పాడుతోంది. ఎన్నికలకు మరో ఆరు రోజులే సమయం ఉండగా ఓటరు మదిలో ఏముందో అర్థంకాని పరిస్థితి నెలకొంది.

రోడ్డు షోలు, బహిరంగసభలకు హాజరైన జనంతో నాయకులు ప్రత్యేకంగా మాట్లాడిస్తున్నారు. ఏ పార్టీ ఈ ఎన్నికల్లో గెలుస్తుంది? ఏ అభ్యర్థికి ఓట్లు ఎక్కువగా వస్తాయి?అని అడిగితే ఓటర్లు తెలివిగా సమాధానం చెబుతున్నారు. ముందుగా అడిగిన వ్యక్తినే వ్యక్తి గత, పార్టీ వివరాలు ఆరా తీసి అనంతరం ఆ పార్టీయే గెలుస్తుందని చెప్పి తప్పించుకుంటున్నారు. దీంతో ఓటరు నాడి పట్టుకోవడం కష్టంగా మారిందని నాయకులు వాపోతున్నారు. లోక్‌సభ ఎన్నికల గడువు(ఈనెల 13వ తేదీ) సమీపిస్తున్న నేపథ్యంలో తమ శక్తియుక్తులన్నీ కేంద్రీకరించి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ఇప్పటికే అన్ని పార్టీల అభ్యర్థులు, అనుచరులు గెలుపే లక్ష్యంగా ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేస్తున్నారు. ఉదయమే బస్తీలు, కాలనీల్లో వెళ్లి ప్రచారం చేసినా రాత్రివేళ తమ పార్టీ పరిస్థితులపై ఆరా తీస్తున్నారు.ఓటరు మదిలో ఏముందో అర్థం కాక అయోమయానికి గురవుతున్నాయి. ఇప్పటికే అన్ని పార్టీల అభ్యర్థులు, అనుచరులు గెలుపే లక్ష్యంగా ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేస్తున్నారు. ఏ పార్టీ ప్రచారం జరిగినా పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరవుతుండటంతో వారు ఎన్నికల్లో ఎవరికి మద్దతు తెలుపుతారో తెలియక నాయకులు, అభ్యర్థులు తికమక పడుతున్నారు. సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి, హైదరాబాద్, చేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గాల్లో కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ ప్రచారంలో దూసుకెళ్తున్నారు ఎన్నికల సమయం దగ్గర పడుతున్నా ఓటరు నాడి అర్థం కాక అయోమయంలో ఉన్నారు.

ఎన్నికలకు ఆరు రోజులే సమయం ఉండగా ఇంకా ఆయా పార్టీల్లో నాయకులు, అనుచరులు అటు నుంచి ఇటు..ఇటు నుంచి అటు మారుతుండటం అభ్యర్థులను కలవరపెడుతోంది.ప్రచారం కన్నా తమ పార్టీ నుంచి ఎదుటి పార్టీలోకి చేరికలు లేకుండా చూసుకోవడం, ఎవరన్నా పార్టీ మారితే అవతలి పార్టీ నాయకులు తమవైపు వచ్చేలా దృష్టి పెట్టడానికే ఎక్కువ సమయం సరిపోతోందని అభ్యర్థులు వాపోతున్నారు. మీవెంటే మేము అంటూ కలిసి తిరిగిన నాయకులు, కార్యకర్తలు మరుసటి రోజే కండువాలు మారుస్తుండటంతో ఎవరిని నమ్మి వ్యూహాలు పంచుకోవాలన్నా ఒకటికి రెండుసార్లు అలోచించుకోవాలిస వస్తోందంటున్నారు.గత లోక్‌సభ, శాసనసభ ఎన్నికల్లో ఏ పోలింగ్ బూత్‌లలో ఎన్ని ఓట్లు వచ్చాయి?..ప్రస్తుతం ఎన్ని వచ్చే అవకాశాలున్నాయి?..బస్తీల వారిగా తమ ఓటు బ్యాంకు ఎంత?సమాజిక వర్గాల వారీగా మద్దతు ఎలా ఉండవచ్చు?నాయకుల పార్టీల మార్పుతో కలిగే నష్టం తదితర అంశాలు నాయకులు, అభ్యర్థులు అంచనా వేస్తున్నారు. ప్రత్యేకంగా కొందరికి బాధ్యతలు అప్పటించి ఎక్కడ బలంగా ఉన్నా.. ఎక్కడ బలహీనపద్మాం వివరాలు సేకరిస్తూ అందుకు అనుగుణంగా వ్యూహాలు మార్చుకుంటున్నారు. ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా వ్యూహ ప్రతివ్యూహాలకు పదును పెడుతున్నారు. ప్రచారానికి మిగిలిన సమయాన్ని వృథాచేయకుండా ప్రజల్లోకి వెళ్తున్నారు. అలాగే గెలుపోటములను ప్రభావితం చేయగలిగిన నాయకులు, కార్యకర్తలతో టచ్‌లో ఉంటూ దిశానిర్దేశం చేస్తున్నారు. ఇతర పార్టీలు, స్వతంత్ర అభ్యర్థుల బలాబలాలపై ఆరా తీస్తూ పోల్ మేనేజ్‌మెంట్‌పై జోరుగా మంతనాలు సాగిస్తున్నారు. అభ్యర్థులు ప్రధానంగా ఎన్నికల మంత్రాంగంపై దృష్టిసారించారు. పోలింగ్ తేదీ సమీపిస్తున్న కొద్ది ఏ పోలింగ్ స్టేషన్‌లో ఎన్ని ఓట్లు ఉంటాయి. అక్కడ ఏజెంట్లుగా ఎవరిని నియమించాలనే అంశంపై ముందే ఆరా తీస్తున్నారు. ఎప్పటికప్పుడు ప్రధాన అనుచరులతో క్షేత్రస్థాయిలో పరస్థితులను బేరీజు వేస్తూ అందుకు అనుగుణంగా నిర్ణయాలను తీసుకుంటున్నారు. ఓటర్లను ప్రభావితం చేయగలిగే నాయకులకే బాధ్యతలు అప్పగిస్తూ రోజూ పరిస్థితిపై ఆరా తీస్తున్నారు. తాము గెలిస్తే చేసే పనులను ఆయా నాయకులకు వివరించి ఓటర్లకు చేరవేసేలా దిశానిర్దేశం చేస్తున్నారు.

## కాంగ్రెస్, బిజెపిలు అబద్దాలకు పుట్టిన కవల పిల్లలు

### -బిజెపి అభ్యర్థి ఫేక్ వీడియోలతో చేస్తున్న గ్లోబల్ ప్రచారాలను ప్రజలు నమ్మొద్దు
### -కెసిఆర్‌ను అవమానపరిస్తే మెదక్‌ను అవమానపరిచినట్లే
### -కాంగ్రెస్, బిజెపిలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలి
### -మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హారీష్‌రావు



నర్సాపూర్‌లో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశంలో మాట్లాడున్న ఎమ్మెల్యే హారీష్‌రావు తదితరులు

**నర్సాపూర్ మే, 6. ప్రభాతవార్త :**
కాంగ్రెస్ బిజెపి రెండు పార్టీలు అబద్దాలకు పుట్టిన కవల పిల్లలని ఈరెండు పార్టీలను ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హారీష్‌రావు అన్నారు. సోమవారం నర్సాపూర్‌లోని కంజర్లయాదవ్ ఫంక్షన్ హాల్‌లో బిఆర్ఎస్ పార్టీ సన్నహక సమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హారీష్‌రావు మాట్లాడుతూ పది సంవత్సరాల బిజెపి పాలనలో, రాష్ట్రంలో 5 నెలల కాంగ్రెస్ పాలనలో చెప్పడానికి ఏమి లేదన్నారు. ఈ ఎన్నికల సమయంలో ప్రజలకు మాయా మాటలు చెప్పిగ్లోబల్ ప్రచారం చేస్తుబిఆర్ఎస్ పై బురద చల్లుతూఓట్లు దండుకోవాలని చూస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ 6 గ్యారంటీల పథకాలను అమలు చేస్తున్నామని అబద్దాలు చెబుతున్నాడని మండిపడ్డారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు అమలు చేసిన గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ వెళ్లి ఆ గ్రామాల్లో ఓట్లు అడుగుకోవచ్చని ఆమలు చేసిన గ్రామాల్లో బిఆర్ఎస్ పాక్టీ ఓట్లు అడగదని అన్నారు. కాగా కాంగ్రెస్ 6 గ్యారంటీలు అమలు కాని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు అడిగే హక్కులేదన్నారు. ఆ గ్రామాలకు కాంగ్రెస్ పార్టీ వెళ్లవద్దని తెలిపారు. 6 గ్యారంటీలు అమలుకాని గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ ఖచ్చితంగా ఓట్లు అడుగుతుందని దీనికి కాంగ్రెస్ పార్టీ సిద్ధమాఅని సవాల్‌విసిరారు.మెదక్ జిల్లా కీర్తిని ఆకాశానికి ఎత్తినా కెసిఆర్ ను తిటట్టం సరికాదని, పరిపాలనా సౌలభ్యం కోసం కెసిఆర్ కొతగా జిల్లాలను ఏర్పాటు చేస్తె ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జిల్లాలను రద్దు చేస్తామని చెప్పడం ఎంత వరకు సమంజసమని ఆయన పశ్నించారు.జిల్లా ల రద్దును వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.బిజెపి 10 సంవత్సరాల పాలనలో తెలంగాణకు మొండి చేయి చూపించిందని బిజెపి పార్టీ తెలంగాణకు చేసిందేమి లేదన్నారు. ఈఎన్నికల నేపథ్యంలో బిజెపి అభ్యర్థి రఘునందన్‌రావు గ్లోబల్ ప్రచారం చేస్తు మీడియాల్లో ఫేక్ విడియోలు, ఫేక్ ప్రెస్‌మీట్‌లు, జిమ్మిక్కులతో గ్లోబల్ ప్రచారం చేస్తు బిఆర్ఎస్ పై దుష్ప్రచారం చేసెందుకు కుట్రలు పన్నుతున్నారవి ప్రజలు నమ్మవద్దని అన్నారు.ఈ మేరకు బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి వెంకట్రామ్‌రెడ్డి పై తప్పుడు విడియోలు సృష్టించి బిజెపి యువ యోర్చా నాయకుల పై పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ లో కేసు లునమోదైనట్లు తెలిపారు.ఈ ఎన్నికల్లో తెలంగాణా కోసం పోరాడి పాటు పడిన బిఆర్ఎస్ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ బలపరిచిన అభ్యర్థికి మెదక్ జిల్లా ప్రజలు మద్దతు తెలిపి ఆశీఆర్వదించి గెలిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీతారెడ్డి, బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి వెంకట్రామ్‌రెడ్డి, మాజీ గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్. జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్, బిఆర్ఎస్ నాయకులు సింగాయిపల్లి గోపి,మున్సిఫల్ చైర్మన్ అశోక్‌గౌడ్ వైస్ చైర్మన్ నహిమొద్దీన్,జడ్‌పిటీసి బాబ్యానాయక్, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు బోగ శేఖర్, సీనియర్ నాయకులు సత్యంగౌడ్, గొర్రె వెంకట్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శివ కుమార్,మాజీ సర్పంచ్ లుబిఆర్ఎస్‌పార్టీ నాయకుల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శివంపేటలో పోలింగ్ కేంద్రం పరిశీలన

**చౌటకూరు, మే 6, ప్రభాతవార్త:** మండలంలోని శివంపేటలోని పోలింగ్ కేంద్రాలను సోమవారం అడిషనల్ ఎస్సీ సంజీవరావు, అందోల్ ఆర్‌డిఓ పాండులు పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల కొరకు ఏర్పాటు చేస్తున్న సౌకర్యాలపై అధికారులు రెవిన్యూ, పోలీసు అధికారులను అడిగితెలుసుకున్నారు. ఓగర్లు ఇబ్బందులకు గురికాకుండా తగు సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు.కార్యక్రమంలో జోగిపేట సిఐ అనిల్ కుమార్, పుల్కల్ ఎస్ఐ శ్రీకాంత్, చౌటకూరు తహసీల్దార్ ఈశ్వరి రాణి ఉన్నారు.



శివంపేటలో పోలింగ్ స్టేషన్‌ను పరిశీలిస్తున్న అడిషనల్ ఎస్సీ సంజీవరావు

## ప్రమాదవశాత్తు నీట మునిగి యువకుడు మృతి



మృతి చెందిన దుర్గేష్

**కొల్చారం, మే5 ప్రభాతవార్త:**
మొక్కు తీర్చుకోవడానికి దుర్గమ్మ దర్శనానికి వచ్చి ప్రమాదవశాత్తు నీట మునిగి యువకుడు మృతి చెందాడు. ఈ ఘటన సోమవారం కొల్చారం మండల పరిధిలోని ఘనపూర్ శివారు ప్రాంతంలో ఏడుపాయల వనదుర్గ సమీపంలో మంజీరా పాయల్లో చోటుచేసుకుంది. కౌడిపల్లి మండలం సదాశివపల్లి గ్రామానికి చెందిన భూమేష్, యశోదల కుమారుడు దుర్గేష్ (15) ఏడుపాయల దుర్గా భవాని దర్శనం నిమిత్తం వచ్చాడు. ఇటీవలే 10వ తరగతి పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించాడు. దుర్గేష్ మంజీరా పాయల్లో స్థానానికి వెళ్లి ప్రమాదశాత్తు నీట మునిగి మృతి చెందాడు. ఘటన స్థలానికి కొల్చారం ఎస్ఐ మహమ్మద్‌గౌడ్ చేరుకొని గజ ఈతగాళ్ల సహాయంతో వెతికించగా మృతదేహ లభ్యమైంది. కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలిస్తున్నట్లు తెలిపారు.

## బెల్ట్‌షాపులపై టాస్క్‌ఫోర్స్ దాడులు

### -12లీటర్ల విస్కీ..11లీటర్ల బీర్లు స్వాధీనం

**హుస్నాబాద్,మే6, ప్రభాతవార్త**
హుస్నాబాద్ నియోజకవర్గంలోని అక్కన్నపేట మండలం మల్లంపల్లి గ్రామంతో పాటు గౌరవెల్లి గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులపై సిద్దిపేట టాస్క్‌ఫోర్స్ అధికారులు సోమవారం దాడులు నిర్వహించారు.ఈ సందర్భంగా మల్లంపల్లి కిరాణా షాపులో బెల్ట్ షాపు నిర్వహిస్తున్న మార్క సాయిలు వద్ద 12లీటర్ల విస్కీతో పాటు బీర్ల,గౌరవెల్లి గ్రామంలో చీకట్ల రాజయ్య కిరాణా షాపులో అక్రమంగా బెల్ట్‌షాపు నిర్వహిస్తున్నారన్న పక్కా సమాచారంతో దాడులు నిర్వహించి 11లీటర్ల బీరు బాటిల్లు స్వాతీనం చేసుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఇండ్లలో, హోటళ్లలో .ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలతో పాటు ఇతర దుఖానాలలో అనుమతులు లేకుండా అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక ,పిడిఎస్‌రైస్, అక్రమ రవాణా చేసినా..పేకాట,జూదం,గంజాయి లాంటి ఇతర మత్తు పదార్థాలు విక్రయించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎవరైనా ఇటాంటి కార్యక్రమాలకు పాల్పడితే టాస్క్‌ఫోర్స్ అధికారుల 8712667445, 8712667446,8712667447 నంబర్లకు సంప్రదించాలని వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.



టాస్క్‌ఫోర్స్ దాడుల్లో దొరికిన బీరు బాటిళ్లు, మధ్యం